





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబర్ 25, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## బస్సులో అగ్గి..

# బతుకులు బుగ్గి

### 19మంది సజీవ దహనం



- హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న 'వేమూరి కావేరి' బస్సు జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొట్టి 200 మీటర్లు అలాగే ఈడ్చుకెళ్లిన డ్రైవర్
- బస్సు కింద ఇరుక్కుపోయిన పల్సర్ బైక్.. పెట్రోల్ ట్యాంకు మూత ఊడి మంటలు
- క్షణాల్లో బస్సుకు వ్యాపించిన అగ్నికీలలు.. సెన్సర్లు పనిచేయక తెరుచుకోని డోర్లు
- బయటికి వచ్చే దారి లేక ప్రయాణికుల ఆర్తనాదాలు.. బస్సులోనే మాడిమసి
- డీఎన్ఏ పరీక్షల అనంతరమే మృతదేహాల అప్పగింత
- 27 మంది సురక్షితంగా బయటకు.. బస్సు ఢీకొనడంతో యువకుడి మృతి

క్షణాల్లో ఇంటికి చేరుకుంటామని అనుకున్న ప్రయాణికులు నిద్రలోనే విగతజీవులుగా మారారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచింది. హైదరాబాద్ నుంచి బెం గళూరుకు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రై వేట్ బస్సును (నంబర్ 01 ఎన్ 9490) బైక్ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్ర యాణికులు గాఢనిద్రలో ఉండటంతో తేరుకునేలో పే బస్సు దగ్ధమైపోయింది. ఆ సమయంలో బస్సులో 43మంది ప్రయాణికులు ఉన్నారు.



## మున్సిపాలిటీలకు

# 2,780 కోట్లు

- నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కొత్త మున్సిపాలిటీలకు 15కోట్లు
- 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం
- కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం ఆదేశం

## రేవంత్‌రెడ్డీ..
## దమ్ముంటే అశోక్‌నగర్‌కు రా!



- ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయమాటలు చెప్పి మోసం చేశావ్
- ఎన్నికల ముందు వేడుకొని, వాడుకొని, అధికారంలోకి వచ్చాక వదిలేశావ్
- 'కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు' ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు



## దూసుకొస్తున్న మొంథా తుపాను

::: ఏపి, తెలంగాణలో భారీ వర్షాలు

## దేశ నిర్మాణంలో యువత కీలకం

- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ వర్చువల్ ప్రసంగం
- 51 వేల మందికి నియామక పత్రాలు అందజేత
- ఇవి ఉద్యోగాలు కావు.. జాతి నిర్మాణానికి దక్కిన అవకాశాలు
- యూపీఎస్సీ అభ్యర్థుల కోసం అందుబాటులో 'ప్రతిభా సేతు'
- జీఎస్టీ సంస్కరణలు ఉపాధి ఉత్సవ్‌గా మారాయన్న ప్రధాని





## నిబంధనలను సర్కారే ఉల్లంఘిస్తే ఎలా?

- లిక్కర్ దుకాణాల దరఖాస్తుల గడువు పెంపుపై హైకోర్టు ప్రశ్న
- ఏ నిబంధన మేరకు గడువు పొడిగించారో సర్కార్ చెప్పాలి
- కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యలు..
- తదుపరి విచారణ నేటికి వాయిదా



## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సతీష్ మేనకోడలు కొలుకులపల్లి సీతమ్మ – కీ"శే వెంకటేశం దంపతుల కుమార్తె జ్యోతి– రవి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ఈ వివాహ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ బిక్షం, కాంగ్రెస్ నాయకులు అక్బర్ అలీ, బకారం నాగరాజు, ఉప్పల వెంకటేష్, డాక్టర్ లింగస్వామి, ప్రముఖ వ్యాపారవేత్త ఓంకార్, తదితరులు పాల్గొన్నారు



## సొంత నిధులతో రోడ్డు మరమతులు చేయించిన చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 24( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రం నుంచి మేళ్లచెరువు కు వెళ్లే రోడ్డును, మరియు అక్కడి నుంచి నేళ్దాం పాడు గుట్టల పైభాగం వరకు, ఆటు నుంచి రాచకొండ లోని పెద్దమ్మ గుడి వరకు ఇటీవల వర్షానికి గుంతలు పడి వాగులుగా మారిన, (నడవడానికి వీలులేని విధంగా) రోడ్డును 12 కిలోమీటర్ల దూరం వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల మల్ల కృష్ణారెడ్డి తన సొంత నిధులతో గత 15 రోజులుగా జెసిబి యంత్రంతో మరమ్మత్తులు చేయించాడు. రైతులు గిరిజనులు తమ వ్యవసాయ బావుల వద్దకు నడవడానికి వీలు లేకుండా మారిపోయిన ఈ రోడ్డును కృష్ణారెడ్డి కలిసి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని అడగడంతో సొంత నిధులు కేటాయించి మరమ్మత్తు చేయించాడు. వాహనాలు వెళ్లే విధంగా రోడ్డును నిర్మాణం చేయించాడు. ఈరోజు మరమ్మత్తులు చేసిన రోడ్డును చల్ల మల్ల కృష్ణారెడ్డి స్వయంగా వచ్చి పరిశీలించాడు. రైతులను కలిసి మాట్లాడారు. రోడ్డు మరమ్మతులు చేయించినందుకు చలమల కృష్ణారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాస మల్ల యాదయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు నరసింహ సినియర్ నాయకులు చెక్క నరసింహ బైకని నరేందర్ యాదవ్ మినుగు గోపాల్ బిట్టు సత్యనారాయణ చిలివేరు యాదయ్య అబ్బరగొని వంశీ యాదవ్ నోముల నాగరాజు యాదవ్ వర్దంలింగస్వామి సిలువేరు వెంకటేష్ నరాల నర్సింహ దుర్గం వెంకటయ్య బిమనాయక్‌జిఎడ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## గోరక్షకుల రక్షణలో ప్రభుత్వం విఫలమవుతుంది.

### - బీజేపీ పట్టణం అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్



కల్వకుర్తి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:– గోవుల అక్రమ రవాణాను అడ్డుకుంటున్న గోరక్షకుల పై దాడులకు పాల్పడడం దుర్మార్గమని,హేయమైన ఈ చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే చట్ట ప్రకారంగా శిక్షించాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నయాని ఆరోపించారు. పోలీసుల పై రౌడీ షీటర్ల దాడికి పాల్పడడం ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ఎంఐఎం ఆగడాలు మితిమీరిపోతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో గోహంతకుల ఆగడాలు శృతి మించి పోతున్నాయని హిందువులని లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. గోవులను తరలించే వారి సమాచారం ఇస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంతోనే గోరక్షకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై కాల్పులకు పాల్పడిన వ్యక్తిని అతని అనుచరుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### - ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన బీసీ జేఏసీ

కల్వకుర్తి, అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మండలంలో బీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్డీవో జనార్ధన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. బీసీలు సమాజంలో కీలక భూమిక వహిస్తున్నప్పటికీ, ఆర్థిక, సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు గడిచినా, బీసీలకు తగిన స్థానం, అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉందని, వారిని సమాన అవకాశాల దిశగా తీసుకెళ్లాలంటే 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా అన్ని రంగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా శాతాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రిజర్వేషన్ సహజ హక్కుగా ఇవ్వాలని, దానిని ఆలస్యం చేయడం అన్యాయమని నాయకులు అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం ఈ అంశంపై సత్వర నిర్ణయం తీసుకొని బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### - పూజలో పాల్గొన్న ఐక్యత పొండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:– కడ్తాల్ మండలం కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ తుల్జాభవానీ మాతా దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేందర్ రెడ్డి పూజాల్లో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి,శాంతిని అందించే గొప్ప నిలయాలు అని,ఆలయాల అభివృద్ధికి అందరం సహకారం అందించాలని,మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తూ, భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరి పై ఉందని తెలుపుతూ,కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న తుల్జాభవాని మాతా దేవాలయ అభివృద్ధికి తండా వాసుల,స్థానిక నాయకుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి రూ" 3,00,000 మూడు లక్షలతో సహకారం అందించడం జరిగిందని, మొదటి విడతగా ఆలయ నిర్మాణానికి రూ"1,00,000 ఒక లక్ష అందించడంతో పాటు రెండో విడతగా ఆలయానికి రూ.2,00,000 (రెండు లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని, ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్,మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్,నర్సింగ్, లక్ష్మణ్,నరేష్, జన్య,రాజు, దేవుల మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని

### - కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కల్వకుర్తి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:–బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. మంగళ నీరాజనాలతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో . బోజ్య మహారాజ్ మాజీ సర్పంచులు భిక్య నాయక్ హరిచంద్ నాయక్ రాములు నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు నాయక్ శంకర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ రాజు నాయక్ శీను నాయక్ టిక్ లాల్ నాయక్ నరేష్ నాయక్ జాన్యా నాయక్ రూప్ సింగ్ నాయక్ శీను నాయక్ అంజి రాజు రవి రెడ్యా హరియా జగన్ చందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందిని" అవార్డ్స్-2025 జాతీయ పద్య, సాంఘిక నాటక పోటీలు,

**శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శనలు**

**నాటక సమాజాల నుండి దరఖాస్తులు ఆహ్వానం**

**మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు**

**కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు రామావతారం, కృష్ణమూర్తి**



మిర్యాలగూడ అక్టోబర్ 24:–( వార్త మిర్రర్) ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే జాతీయస్థాయి పద్య సాంఘిక నాటక నాటిక పోటీల నిర్వహణలో ముందున్న మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో ఈ సారి జరగనున్న పోటీలలో నందిని అవార్డ్స్–2025 పేరుతో జాతీయ పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు, శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరిమి రామావతారం, పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లంభట్ల వెంకట లక్ష్మీనారాయణశర్మ, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్ లు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్య నాటక సాంఘిక నాటిక పోటీలకు నవంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు దరఖాస్తులు నాటక సమాజాల నుండి స్వీకరించబడతాయని వారు తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో ప్రాథమిక పరిశీలన 2026 జనవరిలో నిర్వహిస్తామన్నారు. జాతీయ పోటీలు మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో 7 మార్చి2026 నుండి 15 మార్చి2026 వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో 8 పద్య నాటకాలు 8 సాంఘిక నాటకాల సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి జనవరిలో పోటీలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ఈసారి నాటక, నాటిక పోటీలలో పాల్గొనే కళాకారులకు పారితోషికం రూ.50,000లు అందజేయన్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా జాతీయ పద్య, నాటక ప్రథమ బహుమతి రూ 50,000లు, ద్వితీయ బహుమతి రూ.40, 000లు, తృతీయ బహుమతి రూ.30,000లు అందజేయన్నట్లు వారు తెలిపారు. సాంఘిక నాటిక పోటీలలో ప్రథమ బహుమతి రూ.25,000లు, ద్వితీయ బహుమతి రూ.20,000లు, తృతీయ బహుమతి రూ.15, 000లు అందజేసినట్లు తెలిపారు కళాకారులు అందరికీ సర్టిఫికెట్లు, ఉత్తమ పద్య, సాంఘిక నాటక పోటీలలో ప్రతిభ చూపిన వారికి నందిని అవార్డ్స్ అందజేయనున్నట్లు వారు వివరించారు. నూతన రచన నాటక, నాటికలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రాథమిక పరిశీలనలో న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకే నాటక, నాటికలు ఎంపిక చేయబడతాయని ఎలాంటి ఆక్షేపణలు అంగీకరించబడవన్నారు. సమావేశంలో సహాయ కార్యదర్శి ఆర్.వీర ప్రతాప్, సభ్యులు ఎల్లయ్య, సత్యనారాయణలున్నారు.

## నల్లగొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ ఎస్ఎ డీప్యూటేషన్ రద్దుచేసి సూర్యాపేటకు జిల్లాకు పంపాలి

**నల్లగొండ, సూర్యాపేట జిల్లా కలెక్టర్లను సైతం**

**పక్కదారి పట్టించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు**



మిర్యాలగూడ అక్టోబర్ 24:–( వార్త మిర్రర్) డిప్యూటేషన్లకు కేంద్ర బిందువుగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్ మారిందన్నారు. మాట్లాడుతు ట్రాన్స్ఫర్ నిబంధనలకు విరుద్ధంగా ఒక వ్యక్తికి లాభం చేకూర్చే విధంగా నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, అధికారులు ప్రభుత్వ నిబంధనలను పక్కకు పెట్టి, తెలంగాణ ప్రభుత్వం బదిలీలపై నిషేధం విధించినషిఫ్టింగ్ పేరిట వేరే ఇతర జిల్లాకి బదిలీ చేసినట్లుగా చూపిస్తూ మరల నల్గొండ జిల్లా కార్యాలయానికి తీసుకురావడం వెనుక మతలబు ఏమిటన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా షిఫ్టింగ్ పద్ధతిలో డిప్యూటేషన్ పై అవినీతి ఆరోపణలు ఉన్నా కానీ నల్గొండ జిల్లా కు తీసుకువచ్చి, ఉద్యోగుల సర్వీస్ వ్యవహారాలలో కీలకమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ని తిరిగి అతనికే అప్పజెప్పడం వెనుక జరిగిన లావాదేవీల వ్యవహారం ఏంటి? సీనియర్ అసిస్టెంట్ నల్గొండ జిల్లాలో అతని డిప్యూటేషన్ తక్షణమే రద్దు చేయాలి. రెగ్యులర్ పోస్టు సూర్యాపేటకు పంపించి అక్కడ కనీసం రెండు మూడు రోజులు విధులు నిర్వహించకుండా నల్లగొండ, సూర్యపేట జిల్లా కలెక్టర్లను సైతం మోసం చేస్తూ తిరిగి నల్గొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో అక్రమ డిప్యూటేషన్ ద్వారా రావడం జరిగింది. తక్షణమే ఆ డిప్యూటేషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. నల్గొండ జిల్లా గిరిజన శాఖలో రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా లేనప్పటికీ, మాడ విభాగం సీనియర్ అసిస్టెంట్ పోస్టు శాంక్షన్ అయి ఉన్న ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతిలో 2018లో యాదాద్రి భువనగిరి నుంచి నల్గొండ జిల్లా కి సీనియర్ అసిస్టెంట్ గా అప్పటి అధికారుల అండదండలతో వచ్చి, రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టు లేనప్పటికీ, మాడా సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం నుంచి రెగ్యులర్ ఎంప్లాయ్ 010 పద్దు కింద జీతం లేనప్పటికీ, ఉన్నతాధికారుల అండదండలతో యదేచ్ఛగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రెగ్యులర్ ఎంప్లాయ్ సాంక్షన్ పోస్ట్ లేని స్థానంలో 8 సంవత్సరాల నుంచి జీతం తీసుకోవడం అనేది ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధమన్నారు. సీనియర్ అసిస్టెంట్ కి సాంక్షన్ పోస్ట్ లేనప్పటికీ, మాడ విభాగంలో 010 పద్దు క్రింద జీతం ఇవ్వడంలో ప్రభుత్వం నుంచి ఏమైనా అనుమతి తీసుకున్నారా? నిబంధనల ప్రకారం గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దు కింద జీతం ఇవ్వాలన్నారు.మరి ఇట్టి జీవితం సదరు సీనియర్ అసిస్టెంట్ కు ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి ఏమైనా బడ్జెట్ ప్రతిపాదనలు 2018 లో గిరిజన శాఖ నల్గొండ నుంచి పంపినారా? సీనియర్ అసిస్టెంట్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? పత్రికలో వచ్చిన వరుస కథనాలలో జీతం ఆపినారని మళ్లీ వార్తా కథనాల ద్వారా తెలిసినదన్నారు. దీని ద్వారా సీనియర్ అసిస్టెంట్ అతిక్ పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని నిజ నిరూపణ అయినవన్నారు.మరి తక్షణ చర్యగా తెలంగాణ ప్రభుత్వం నుంచి ట్రాన్స్ఫర్స్ బ్యాన్ ఉన్న షిఫ్టింగ్ పేరుతో వేరే జిల్లాకి బదిలీ చేసి, మరల తక్షణమే ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న ఉద్యోగిని డిప్యూటేషన్ పై నల్గొండ జిల్లాకు వెంటనే తీసుకురావడం వెనక ఏ రకమైన ఆర్థిక లావాదేవీలు జరిగినాయి? ఒకవైపు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఇటీవలపనిష్మెంట్ చర్యగా సీనియర్ అసిస్టెంట్ పైన ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా షిఫ్టింగ్ పేరున రెగ్యులర్ పోస్ట్ ఉన్న జిల్లాకు ప్రభుత్వం నుంచి ట్రాన్స్ఫర్లు నిషేధం ఉన్నప్పటికీ హుటాహుటిన ప్లేసు షిఫ్టింగ్ పేరిట వేరే జిల్లాకు బదిలీ చేసి మళ్లీ హడావిడిగా అదే నోట్ ఫైల్ పైన నల్గొండ జిల్లాకు డిప్యూటేషన్ పై తీసుకురావడం వెనుక ఆంతర్యం ఏమున్నదన్నారు.డిపార్ట్మెంట్లో కీలక విభాగమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నిర్వర్తిస్తూ గిరిజన శాఖ ఉద్యోగుల ప్రమోషన్లు, పనిష్మెంట్లు, విచారణలు, ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్స్, స్కాలర్షిప్స్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, బిఎస్ఎస్కాలర్షిప్ తదితర అన్ని అంశాలకు సంబంధించిన సెక్షన్ నుతన గుప్పిట్లో పెట్టుకొని, అక్రమ పద్ధతిలో జీఓ నెంబర్ 140కి విరుద్ధంగా, సీనియర్ అసిస్టెంట్ సాంక్షన్ పోస్టు నల్గొండలో లేనప్పటికీ, అందులో నియామకమై 010 పద్దు కింద రెగ్యులర్ వేతనాన్ని, 2018 సంవత్సరం నుండి ఇప్పటివరకు దాదాపు ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన నల్లగొండ జిల్లాగిరిజన సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే అతని ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నల్గొండ జిల్లాలో తొలగించి, ఇప్పటివరకు 010 వేతనం కింద పొందిన రెగ్యులర్ సాలరీని రికవరీ చేసి, అతని పూర్వస్థానానికి పంపాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు, బన్నీ పాల్గొన్నారు

## దొరికిన ఫోనును పోలీస్ వారికి అప్పజెప్పిన పత్రిక విలేఖరి సింగం కృష్ణ



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్24,( వార్త మిర్రర్):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ గన్నేరు ప్రాంతంలో పత్రికా విలేఖరి సింగం కృష్ణ రాచకొండ జలపాతాలను చిత్రీకరిస్తున్న సమయంలో వారికి ఫోన్ దొరికినది.ఈ ఫోనును సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. జగన్,కి అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహేందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం,శ్యామ్ సుందర్ రెడ్డి,గిరిధర్ ,భద్రయ్య, లింగారెడ్డి,రాము, పోలీస్ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

## శిల్పారామం లో ప్రారంభమైన గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ మేళ...




మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 మేళ ప్రారంభమయింది. ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ , గవర్నమెంట్ అఫ్ గుజరాత్ మేనేజర్ క్లాస్ వన్ శ్రీ ఆర్ ఎస్ షా , మార్కెటింగ్ మేనేజర్ డాక్టర్ స్నేహాల్ మక్వాన మరియు గుజరాత్ నేషనల్ అవార్డీ ఆర్టిసన్స్ అందరు కలిసి గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ ని ప్రారంభించారు. గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్తకళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. ప్రతి ఒకరికి వారు చేసిన హస్తకళా ఉత్పత్తుల గురించి వివరంగా చూపించారు. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు, మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు, తంగలియా చీరలు, చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. కాలావణ్య కుమారి సృజన వలివేటి, కుమారి కీర్తి వలివేటి బృందం భరతనాట్యం ప్రదర్శన ఆద్యంతం అలరించింది. గణేశా స్తుతి, పుష్పాంజలి, అలరిపు, వినాయక కౌతం, శివ తాండవ స్తోత్రం భోశంభో మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలను జరుగుతూ ఉంటాయి...

## పిజిటెట్ లో భాషల సిలబస్ మార్పుకై ముఖ్యమంత్రి కి వినతి...

### ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 23

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న టిజిటెట్ నందు పేపర్ -2 లో తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, సంస్కృతం, కన్నడ మరాఠీ మొదలగు సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ సిలబస్ (60 మార్కులు) లో లేకపోవడం వలన భాషోపాధ్యాయులకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టెట్ టెట్ పేపర్-2 లో కంటెంట్ 60 మార్కులతో నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణ లో కూడా భాషోపాధ్యాయుల టెట్ పేపర్ 2 లో సిలబస్ ను సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ 60 మార్కులు ఉండేలాగా మార్పు చేసి న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి లను సవినయంగా కోరుతూ రిజిస్టర్ పోస్టు, మేయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

### కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు వినతి

### సమాచార హక్కు సాధన సమితి జిల్లా కన్వీనర్

కాప్రా, వార్త మిర్రర్, అక్టోబర్ 23 : ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు విజ్ఞప్తి చేశారు. తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గగన్ కుమార్ మాట్లాడుతూ కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ భూముల రక్షణ కోసం చొరవ చూపాలని కోరారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు తహసిల్దార్ పనిచేసిన సుచరిత పరిరక్షించిన భూములను కాపాడాలని కోరారు. వివిధ సర్వే నంబర్లలో ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంచె వేసినా భూములన్నిటిని కూడా యధావిధిగా రక్షించాలని ఆయన కోరారు. ఇందుకు బైరెడ్డి రాజేష్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూములు కాపాడే విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఖచ్చితంగా స్పందిస్తామని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా చారీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రి కార్మిక టెండర్లు సత్వరమే చేపట్టాలి ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు సయీద్

మిర్యాలగూడ ,అక్టోబర్ 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఏరియా ఆసుపత్రి కార్మిక టెండర్లను సత్వరమే చేపట్టాలని, కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించాలని ఏరియా ఆసుపత్రి కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టెండర్లు. వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల గుత్తేదారు కాలపరిమితి ముగిసినందున వెంటనే కొత్త టెండర్లు పిలవాలన్నారు. వేతనం రూ.26,000ల ఇప్పించాలన్నారు. కాంట్రాక్టర్ కాలపరిమితి ముగిసినందున వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందని తక్షణమే టెండర్లు పిలవాలన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జానిమీయా, పద్మ, శ్రీనయ్య, వెంకటమ్మ, నాగమణి, మహేష్, అంజయ్య, స్వప్న ఉన్నారు

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మిర్యాలగూడ అక్టోబర్ 23:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి గుర్తించిన స్థలంలో సరిహద్దులు నిర్ధారించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 214 లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ప్రతిపాదించగా, మొత్తం 25 ఎకరాల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టేందుకు గాను సరిహద్దులను నిర్ధారించి మ్యాప్ తో సహా పంపించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంలో భాగంగా తరగతి గదులు, హాస్టల్, డార్మెటరీ, లైబ్రరీ, ల్యాబ్ లు, ఆటస్థలం, ఆడిటోరియం, అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ఎం. నారాయణ్ అమిత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్, మిర్యాలగూడ తహసిల్దార్ ఎస్.సురేష్ కుమార్ ఉన్నారు.

## ఎర్రగడ్డలో జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారం లో మియాపూర్ టీమ్ సభ్యులు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఎర్రగడ్డ డివిజన్లో బీజేపీ మియాపూర్ టీమ్ సభ్యులు డోర్ టు డోర్ ప్రచారం ఘనవంతంగా జరిగింది. ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై, వారి సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకుని, బిజెపి పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి దీపక్ రెడ్డి కి మద్దతుగా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే అవకాశాన్ని మాకు లభించింది అని ప్రచారం ద్వారా ప్రజలలో బీజేపీ వైపు ఉత్సాహం, కృషి మరియు అభివృద్ధి కోసం ఆకాంక్షను స్పష్టంగా గుర్తించి ఆ దిశగా అంకిత భావం తో పని చేస్తున్నాము అని తెలిపారు. ప్రచారంలో ముఖ్యంగా నల్లూరి పట్టాభిరామ్ మియాపూర్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కన్నికంటి ప్రభాకర్ పొలిటికల్ అనలిస్ట్ ఎర్రగడ్డ డివిజన్ నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా రాజు (బూత్ 85, 86, 87, 88, 89, 90) , రాజు వారి టీం జ్యోతి, అంజలి, దివ్య, రినా కృషితో ప్రజలకు పార్టీ అభ్యర్థి విజయం సాధించే దిశగా అవగాహన కలిగించబడింది. వారి కృషి కిప్రత్యేక ధన్యవాదాలు రాజు గారి టీమ్ కి, వారి సహకారం , కృషి వల్ల ప్రచారం మరింత విజయవంతంగా సాగింది అని ఖచ్చితంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రచారం విజయవంతం కావడంలో టీమ్ పట్టాభి సభ్యులు నరేష్, మాధవి రాణి, ప్రసాద్, స్వరూప్, బాబా, సఫారీ, బాబాయ్ ముఖ్యంగా కృషి చేశారు. ప్రజల దగ్గరికి చేరి వారి సమస్యలను వినడం, పార్టీ విధానాలను వివరించడం ద్వారా ఈ ప్రచారం మరింత ప్రభావవంతంగా నిలిచింది.ఈ కార్యక్రమం నల్లూరి పట్టాభిరామ్ బిజెపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. వారి నాయకత్వం, అనుభవం, సమన్వయం వల్ల మేము ప్రజలతో మరింత దగ్గరగా చేరగలిగాము.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రజలు, నాయకులు, టీమ్ సభ్యులు , సామాజిక ప్రతినిధులు మన బీజేపీ జెండా ఎగురుతుందని, ప్రజల సంకల్పం దృఢంగా ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎర్రగడ్డ డివిజన్ ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి కి భారీ మద్దతు ఏర్పడినట్టు స్పష్టమైందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వెజిటేబుల్ మార్కెట్ అభివృద్దే లక్ష్యం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో నూతనంగా చేపడుతున్న పునర్నిర్మాణ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీతో కలిసి పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుందరీకరణతో మార్కెట్ ను ఆదర్శంగా తీర్చితిద్దుతామని వారు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తించి పనులు చేపడుతున్నట్లు అన్నారు. మార్కెట్ అభివృద్ధితో పాటు చిరు వ్యాపారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశంగౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, కే రాంచందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, రషీద్, అజీమ్, అస్లాం, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు, అజామ్, సాయి, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### నియోజక వర్గంలో రోడ్లకు 470 కోట్లు మంజూరు

### ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ అక్టోబర్ 23 వార్త మిర్రర్::దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండలో గురువారం నాడు ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గం పరిధిలో రోడ్ల నిర్మాణానికి 470 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పంచాయతీల శాఖ, ఆర్ అండ్ బి, గిరిజన శాఖ, హామ్ నిధుల నుండి నియోజకవర్గ పరిధిలో బీటీ రోడ్లు, కాజ్ వేల నిర్మాణానికి గాను 470 కోట్ల నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లిలో ఆర్టీవో కార్యాలయం మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వ్యక్తిగత విమర్శలకు రాజకీయ సవాల్ విసిరిన ఎమ్మెల్యే బాలు నాయక్. తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసిన రాజకీయ ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ... వ్యక్తిగత ఆరోపణలు పునరావృతం అయితే మీ చిట్టా విప్పుతానని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో రవీంద్ర కుమార్ స్వగ్రామం రత్య తండా తో పాటు ఇటీవల కొంతమందిని కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ లో చేర్చుకున్న పెద్ద ఆడిచర్లపల్లి మండలం ధర్మరేఖ్యతండాలలో నువ్వు గాని, నీ మనుషులను గాని నిలబెట్టి గెలవాలని, మీరు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని, రాబోయే ఎన్నికలలో మా సత్తా ఏంటో చూపిస్తామని రవీంద్ర కుమార్ కు ఎమ్మెల్యే బాలునాయక్ రాజకీయ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో వారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

## బీసీ ఐక్యవేదిక తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీల హక్కు అయినా రిజర్వేషన్ల సాధన పై చేస్తున్న ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని ఎంతటి వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉంటామని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి చందానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులపై బేరి రామచందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చట్టం చేస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపకుండా అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వాలు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. రాజ్ భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ నాయకులను కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం అడ్డుకునే కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఎవరైనా అడ్డుపడాలని చూస్తే బీసీల ఓట్లతో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్లపై ప్రధాని మోదీ స్పందించాలని, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ చట్టం అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు పై రాజభవన్ ముట్టడినీ పోలీసులు అడ్డుకొనీ చందానగర్ పోలీస్ స్టేషన్ కు అక్రమంగా తరలించిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్, సిపిఎం పార్టీ శేర్లింగంపల్లి సభ్యులు కొంగరి కృష్ణ ముదిరాజ్ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.



## ఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన..ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 24

చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర మధుశ్రీ, మర్రిగూడం మండల కేంద్రానికి చెందిన ఈద గిరి, కొండ మల్లేపల్లి మండలం ఎస్సి కాలనీ కి చెందిన అందుగుల తేజశ్రీ, అందుగుల ప్రవల్లిక లు ఎంబిబిఎస్ లో ర్యాంకులు సాధించడం జరిగింది.ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఆర్థిక సోమత లేదు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ద్వారా డైరెక్టర్ అశోక్,చేతులమీదుగా ఒక్కొక్కరికి 50,000 యాభై వేల రూపాయల చొప్పున మొత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. తనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మాకు సహాయం చేసిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వారి ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.



## పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటాం.. కేఎల్ఆర్ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు.. సమత ప్రకాష్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ లో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ఆదేశాల మేరకు.. నియోజకవర్గము మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్.. పహడి షరీఫ్ కి చేరుకొని.. భర్తను కోల్పోయిన నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ సయ్యద్ తపస్సు నీ పరామర్శించడం జరిగింది. పార్టీని నమ్ముకుని సేవలందించే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే.. ప్రజల పార్టీ.. ప్రజా ప్రభుత్వం. నియోజకవర్గంలో ఎన్నో సేవలు అందించినటువంటి మహిళ జనరల్ సెక్రటరీ సయ్యద్ తపస్సు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ.. ఈ కార్యక్రమంలో.. బడంగ్పేట్ మున్సిపల్ అధ్యక్షురాలు అమృత నాయుడు మీర్పేట్ అధ్యక్షరాలు పద్మశ్రీ జలపల్లి అధ్యక్షురాలు నజీం సుల్తానా మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది





## సిపి ఆఫీస్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.. విద్యార్థులకు ఆయుధాల వాడకం పై అవగాహన

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పోలీసులు నేరస్థుల పట్ల వాడే ఆయుధాల పై విద్యార్థులకు సైబరాబాద్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ నెల 21 న నిర్వహించిన పోలీసుల అమరవీరుల దినోత్సవాల్లో బాగంగా శుక్రవారం రోజు శేరిలింగంపల్లి మండల పరిధిలోని విద్యా హై స్కూల్ తో పాటు 15 విద్యా సంస్థల నుండి దాదాపు 8.9మంది విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమ%శీ%లో పాల్గొన్నారు. డీసీపీ సృజన ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన హార్స్ రైడింగ్, డాగ్ షో, పరేడ్ నిర్వహించి అబ్బురపరిచారు. విద్యా హై స్కూల్ కరస్పాండెంట్ త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే ఇలాంటి కార్యక్రమాలు చేపడితే పోలీసులు పట్ల గౌరవం పెరుగుతుందని, వారి వల్లే ఈ సమాజంలో శాంతి భద్రతలు కొనసాగుతున్నాయని కొనియాడారు.



## పలు వివాహ వేడుకల కార్యక్రమాల లో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నగరంలో శుక్ర వారంరోజు జరిగిన పలు వివాహ వేడుకలకు, శుభకార్యాలకు ఆహుతుల , ఆత్మీయుల పిలుపు మేరకు తన అనుచర ఘనంతో వివాహ వేడుకల కార్య క్రమం లకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ బంధం తో ఏకమైన జంటలు ఆదర్శ వంతమైన దంపతులు గా కలసి మెలసి ఉండాలని ఆకాంక్షించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 24చౌటుప్పల్ మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ లో రైతు సోదరులకు లయన్ కామిశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉబ్బు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విచ్చేసి మాట్లాడుతూ, రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక అని అన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని. రైతు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రైతును రాజుగా మార్చే ప్రణాళికలు ప్రజా ప్రభుత్వంలో తయారు చేస్తున్నామని అన్నారు. ప్రజలందరికీ అన్నం పెట్టే రైతులకు , భోజనం పెట్టి ఆకలి తీర్చిన లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్,లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,వ్యవసాయ మార్కెట్ వైస్



చైర్మన్ ఆఫ్ ఇంద్రసేనారెడ్డి,నాయకులు పబ్బు రాజు గౌడ్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎండి అతహర్ పాషా, సిలువేరు మంగయ్య, మోగుదాల రమేష్,నాంపల్లి రమేష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, చింతల తిరుమలరెడ్డి, చింతల ప్రభాకర్ రెడ్డి మరియు రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొనడం జరిగింది..

# బాధితుల ఆవేదన రోడ్డుమీదకు - కమిషనర్ తీరుపై తీవ్ర ఆగ్రహం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ ఎ ఆర్ జి కాలనీ వాసులు గత ఆరు నెలలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో డ్రైనేజీ పొంగిపొర్లడంతో రహదారులు చెత్త, దుర్వాసనతో నిండిపోవడం, పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరడం వంటివి జరుగుతున్నాయని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, కాలనీ వాసులు కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.కాలనీ ప్రజలు తీవ్ర ఆవేదనతో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు పన్నులు చెల్లిస్తున్నాం, కానీ మా సమస్యలపై ఒక్క అధికారి స్పందించడం లేదు. ఆరు నెలలుగా ఈ దుర్వాసనలో జీవిస్తున్నాం. పిల్లల నుండి పెద్దల వరకు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ తీరుపై కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యను తీర్చమని అడిగితేవాళ్లు ఆసుపత్రిలో పడితే నేనేం చేయాలి? అంటూ ప్రజలను అవమానించేలా మాట్లాడటం అధికారిగా తగదు. ప్రజల సమస్యలపై ఇంత నిర్లక్ష్య ధోరణి బహిరంగంగా కనబరచడం దారుణం అని వాసులు అన్నారు.తరువాత మున్సిపల్ మేనేజర్ సంఘటన స్థలానికి చేరుకుని పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా తాత్కాలికంగా విరమించబడింది.రాళ్లగూడ రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ%–%పది రోజులలో సమస్యను పరిష్కరించకపోతే కాలనీ ప్రజలతో కలిసి



మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. ఇది మొదటి హెచ్చరిక మాత్రమే, ప్రజల ఆరోగ్యం, గౌరవం కోసం చివరివరకు పోరాడతాం. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్రిసెట్టి సైదులు జగదీశ్వర్ రాజు తీగల సురేందర్ రెడ్డి బంగారు రాహుల్ బంగారు సురేష్ ప్రవీణ్ గౌడ్ పవన్ పటేల్ ఏజిఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో డీప్యూటేషన్ రద్దుచేయాలి

### కలెక్టర్ లను సైతం పక్కదారి పట్టించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు

### డిప్యూటేషన్లకు కేంద్ర బిందువు గా మారిన నల్లగొండ జిల్లా

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

దేవరకొండ అక్టోబర్ 24 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ కేంద్రంలో పలు కళాశాలలోఎస్ఎఫ్ఐ సభ్యత్వం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ నిబంధనలకు విరుద్ధంగా ఒక వ్యక్తికి లాభం చేకూర్చే విధంగా నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, అధికారులు ప్రభుత్వ నిబంధనలను పక్కకు పెట్టి,తెలంగాణ ప్రభుత్వం బదిలీలపై నిషేధం విధించినప్పటికీ షిఫ్టింగ్ పేరిట వేరే ఇతర జిల్లాకి బదిలీ చేసినట్లుగా చూపిస్తూ మరల నల్గొండ జిల్లా కార్యాలయానికి తీసుకురావడం వెనుక మతలబు ఏమిటి అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా షిఫ్టింగ్ పద్ధతిలో డిప్యూటేషన్ పై అవినీతి ఆరోపణలు ఉన్నా కానీ గ నల్గొండ గిరిజన సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ పోస్టు లేదు, మాడ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా నల్గొండ డిటిడిఓ కార్యాలయంలో తిష్ట వేసి 101 పద్దు కింద జీతాలు ఎలా తీసుకుంటున్నారని అన్నారు , అదేవిధంగా కొన్ని రోజులుగా



సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వ్యక్తి సూర్యాపేట జిల్లాకు బదిలీ చేసి రెండు మూడు రోజుల్లోనే ఎలా తీసుకొస్తారని అన్నారు, ట్రాన్స్ఫర్ నిషేధ ఉన్న సమయంలో డిప్టేషన్ పై నల్గొండ కార్యాలయానికి ఎలా తీసుకొచ్చారని వారు అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో కీలకమైన విభాగాలలో తన చేతిలో పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తక్షణమే డిప్యూటేషన్ రద్దుచేసి అతన్ని సూర్యాపేటకు పంపాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నక్క గణేష్, అనీల్, శివలిగాం,కొండల్, సుశీల్, జుబేర్ ,సాయి చరణ్,జైరాం,శ్రీకాంత్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎం గ్రాండ్ హెూటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్..

### ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య

### హాజరైన యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు

వార్త మిర్రర్, మల్కాజిగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కె ఎం గ్రాండ్ హెూటల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ , జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ , వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , పిఎన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెూటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ



మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బూరి సుమన్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో సందడిగా గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్..

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందడిగా సాగుతుంది .ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ , గవర్నమెంట్ అఫ్ గుజరాత్ గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్త కళాకారులూ చేనేత హస్త కళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు, మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు, తంగలియా చీరలు, చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. కుమారి పూజిత బందులు బృందం భరతనాట్య ప్రదర్శన, శ్రీమతి వర్ష పాండా బృందం ఒడిసి, సుచిస్మితా బృందం దాండియా నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.




## ఉత్తమ సేవలకు ప్రశంస

కల్వకుర్తి అక్టోబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలకు క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ ను అవార్డుతో సత్కరించారు. క్లబ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి ఆయనను అభినందించడంతో పాటు లయన్స్ ఇంటర్నేషనల్ అవార్డు అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు చెన్నకిషన్ రెడ్డి, జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘు, జనార్దన్ రెడ్డి, లింగయ్య, రామకృష్ణ, శ్రీధర్, గోపాల్, శ్రీనివాసరెడ్డి, శివా జగదీశ్వర్, జూలూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.